వివరాలను వెల్లడిస్తున్న ఫలక్ నుమా ఏసీపీ జావిద్, ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి

## చేతబడి చేయించాడని.. చంపేశారు

### ఫలక్‌నుమాలో ఘటన

చాంద్రాయణ గుట్ట మే 5: తమ కుటుంబానికి చేతబడి చేయించాడన్న అపోహతో ఓ యువకుడిని నడిరోడ్డుపైన దారుణంగా హత్య చేశారు. ఫలక్‌నుమాలో జరిగిన ఈ ఘటనపై ఏసీపీ ఎంఏ జావీద్, ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి విలేకరులకు వివరాలు వెల్లడించారు. బండ్లగూడకు చెందిన మాజీద్ స్థానిక మహ్మద్ నగర్‌లో నివాసం ఉండేవాడు. వీరి ఇంటి సమీపంలోనే షేక్ అఖ్తర్ అలీ (72), షేక్ మహ్మద్ అలీ(32), షేక్ ఉస్మాన్ అలీ(25) కుటుంబం నివసించేది. 2018లో ఈ రెండు కుటుంబాల మధ్య గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో మాజీద్ కుటుంబం ఫలక్‌నుమాకు వచ్చి వట్టేపల్లి ప్రాంతంలో నివసిస్తున్నది. అయితే బండ్లగూడ నుంచి మాజీద్ కుటుంబం వెళ్లిపోయిన తర్వాత అఖ్తర్ అలీ భార్య అనారోగ్యంతో చనిపోయింది. అంతే కాకుండా ఆయన కుమారులు అనారోగ్యం బారిన పడ్డారు. దీనికంతటికి మాజీద్ కుటుంబం చేతబడి చేయించి ఉంటుందని అఖ్తర్ అలీ గట్టిగా విశ్వసించాడు. ఈ నేపథ్యంలోనే అక్తర్ అలీ తన కుమారులతో కలిసి శనివారం మధ్యాహ్నం తీగలకుంట రోడ్డులోని బీబీకా చెష్మా సమీపంలో మహమ్మద్ మాజీద్ ను కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సోమవారం అంబర్ పేటలో ఉన్న తండ్రి కొడుకులను పోలీసులు పట్టుకున్నారు. దక్షిణ మండల డీసీపీ స్నేహ మేహ్రా ఆదేశాలతో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు.

## కేర్‌టేకర్‌గా పనిచేస్తూ.. బంగారం చోరీ

బొల్లారం, మే 5: కేర్ టేకర్ గా పని చేస్తూ ఆభరణాలు అపహరించిన ఘటన బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ తిరుపతి రాజు వివరాల ప్రకారం.. బోయిన్పల్లి ఆనంద్ నగర్‌కు చెందిన దండిభట్ల శివరామకృష్ణ నివాసంలో వృద్ధురాలైన తన అత్తమ్మకు జగద్గిరిగుట్ట కు చెందిన కంచర్ల సువర్ణ (48) కేర్ టేకర్‌గా గత ఏడాది నుండి పనిచేస్తున్నది. కాగా ఈ నెల 3న రోజు సువర్ణ పని నిమిత్తం ఇంటికి వచ్చి మధ్యాహ్నం 3:30 గంటలకు తిరిగి వెళ్ళింది. ఆమె వెళ్లిన కొద్దిసేపటికే ఇంట్లో సుమారు రూ .8 లక్షలు విలువైన ఆభరణాలు 112 గ్రాములు, మొబైల్ ఫోన్ కనిపించకుండా పోయినట్లుగా కుటుంబ సభ్యులు గుర్తించారు. ఈ మేరకు శివరామకృష్ణ బోయిన్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి దర్యాప్తు చేపట్టారు. ఏసీపీ గోపాల కృష్ణమూర్తి పర్యవేక్షణలో ఇంట్లో కెరీటేకర్ గా పనిచేస్తున్న సువర్ణను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా నేరం ఒప్పుకున్నది. ఈ దర్యాప్తును వేగవంతం చేసి చాకచక్యంగా వ్యవహరించిన డీఎస్ఐ తుల్జారాం, డీఐ సర్దార్ నాయక్, సీఐ తిరుపతి రాజ్, క్రైమ్ సిబ్బందిని ఏసీపీ గోపాలకృష్ణమూర్తి అభినందించారు.

# గోపన్‌పల్లిపై భూసేకరణ పిడుగు!

(మొదటిపేజీ తరువాయి)

నమ్మకంతో సామాన్యులు వేలాది మంది అక్కడ లేఅవుట్లల్లో ప్లాట్లు కొనుగోలు చేశారు. కాలక్రమేణా సామాన్యులు వేలాది మంది పైసా పైసా కూడబెట్టుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ భూముల్లో రంగనాథనగర్, బృందావన్ కాలనీ, ద్వారకాపురి కాలనీ, దుర్గాపూర్ కాలనీలు కూడా ఏర్పడ్డాయి. ఇంకా చాలామంది తమ ప్లాట్ల చుట్టూ ప్రహరీలు నిర్మించుకున్నారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ భూములను సేకరించేందుకు కసరత్తు మొదలుపెట్టింది. టీజీఐఐసీ ద్వారా ఆ భూముల్లో ఐటీ పార్కు, సంబంధిత ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు భూసేకరణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడంతో రంగంలోకి దిగిన శేరిలింగంపల్లి తహసిల్దార్ సర్వేనెంబరు 127 నుంచి 173 వరకు, 263 నుంచి 286 వరకు 438.15 ఎకరాల విస్తీర్ణం మేరకు జాబితాను రూపొందించారు. జాబితా మేరకు ఆయా సర్వేనెంబర్లను నిషేధిత జాబితాలో చేర్చాలని గత మార్చి నెలలోనే జిల్లా కలెక్టర్‌కు నివేదికను పంపారు. అదే కాపీని జిల్లా రిజిస్ట్రార్‌కు కూడా పంపారు. దీంతో అప్పటి నుంచి రిజిస్ట్రేషన్ల శాఖ ఆ సర్వేనెంబర్లలో భూములపై క్రయ, విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసింది. నిబంధనల మేరకు నిషేధిత జాబితా (22ఎ)లో భూములను చేర్చాలంటే అందుకు జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఆ మేరకు భూములపై స్పష్టత ఇవ్వాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. దీంతో రంగారెడ్డి కలెక్టర్ అనుమతినిస్తే అధికారికంగా ఈ

71 సర్వేనెంబర్లలోని 438.15 ఎకరాల భూములు శాశ్వతంగా నిషేధిత జాబితాలోకి వెళ్లనున్నాయి. ఇక... ప్రభుత్వం ఐటీ పార్కు, సంబంధిత ప్రాజెక్టుల భూ కేటాయింపుల కోసం ఈ భూములను సేకరించాల్సి ఉన్నందున త్వరలో భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశాలున్నాయి. అనంతరం ఆ భూముల్ని టీజీఐఐసీ ఆధీనంలోకి తీసుకోనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఐటీ రంగం కోసం లేఅవుట్‌ను రూపొందించి ఆ భూముల్ని వేలం ద్వారా విక్రయిస్తుందా? తనఖా పెట్టి రుణం తీసుకుంటుందా? అనేది వేచి చూడాల్సి ఉంది. కాగా గోపన్‌పల్లి గ్రామ పరిధిలోని పలు సర్వేనెంబర్లలోని భూములను ప్రభుత్వం సేకరించనుందనే సమాచారం నెమ్మదిగా ఆ ప్రాంతంలోని కాలనీలు, భూములు, ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి తెలుస్తున్నది. దీంతో పెద్ద ఎత్తున ప్రజల్లో ఆందోళన నెలకొంది. అనేక లేఅవుట్లలో వేలాది మంది ఎన్నో ఏండ్ల కిందట ప్లాట్లు కొనుగోలు చేసిన వారూ ఉన్నారు. వీరందరినీ ప్రభుత్వం చేపట్టనున్న భూసేకరణతో ఆందోళనకు గురి చేస్తున్నది.

# బాక్స్‌డ్రైన్ పనులు చేపట్టండి

జాయింట్ కమిషనర్‌కు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి

మల్కాజిగిరి, మే 5: మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జోన్ జాయింట్ కమిషనర్ డాకు నాయక్‌కు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేరేడ్‌మెట్ డివిజన్లోని స్వర్ణాంధ్ర కాలనీ, గోల్ఫ్ ఫైడ్లలో డ్రైనేజ్ అవుట్‌లెట్ సమస్యను పరిష్కరించాలని అన్నారు. బాక్స్ డ్రైన్ నిర్మాణం, భరణి కాలనీ శ్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, మధురానగర్ మెయిన్ రోడ్డు నుంచి రేణుకనగర్ వరకు బాక్స్‌డ్రైన్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. వినాయకనగర్ డివిజన్‌లోని ముస్లిం శ్మశానవాటికలో ఉన్న రాతి శిలలను తొలగించాలని, నీటిపారుదల శాఖకు సంబంధించి నాలాలు, చెరువుల అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ శ్రీనివాస్, టీపీఎస్ సంగీత, డీఈ పద్మలత, ఆర్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్, ఎలక్ట్రికల్ ఏఈ ప్రసన్న, ఎంటమాలజీ దుర్గాప్రసాద్, వెటర్నరీ సద్గుణ, ఇరిగేషన్ డీఈ శుక్లజ, ఏఈ సుధీర్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, అమీనుద్దీన్, మధుసూదన్ రెడ్డి, శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, భాగ్యనంద్, ఇబ్రహీం, వంశీ, రాజశేఖర్ రెడ్డి, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## గవర్నర్‌ను కలిసిన కులసంఘాల నేతలు

సిటీబ్యూరో, మే 5 (నమస్తే తెలంగాణ): ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని పలు కుల సంఘాల నేతలు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు. సోమవారం రాజ్‌భవన్‌కు చేరుకున్న నేతలు ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈబీసీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి, ఆలిండియా వెలమ సంఘం ఉపాధ్యక్షుడు నీలగిరి దివాకర్ రావు, రవిశంకర్, కమ్మ సంఘం ప్రతినిధులు సుబ్బారావుతోపాటు శ్రీనివాసచారి, యూసుఫ్ బాబు నేతలు గవర్నర్‌ను కలిసి ఈబీసీ వర్గాల గోడును వివరించారు.

### అప్పులు చెల్లించలేక.. ఒత్తిడి తట్టుకోలేక

## ఒంటికి నిప్పంటించుకుని.. ఆత్మహత్యాయత్నం

దుండిగల్, మే 5 : తీసుకున్న అప్పులు వడ్డీతో సహా చెల్లించాలని ఒత్తిడి పెరిగిపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి అప్పు ఇచ్చిన వ్యక్తి ఇంటి ముందే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజుల రామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని శివాలయ నగర్ కు చెందిన శ్రీనివాస్ (40) ఓ ఫార్మా కంపెనీలో బాయిలర్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. ఆయన సతీమణి కూలీ పని చేస్తుండేది. ఈ క్రమంలో ఏడాది క్రితం దంపతులు, బస్తీలోనే ఉండే ఓ మహిళ వద్ద తమ అవసర నిమిత్తం రూ.9 లక్షలు అప్పుగా తీసుకున్నారు. ఇందుకుగాను ప్రతినెలా రూ.36 వేలు మిత్తి కింద చెల్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత ఆరు నెలలుగా శ్రీనివాస్ దంపతులు వడ్డీ డబ్బులు చెల్లించడంలో విఫలమయ్యారు. దీంతో.. తమ డబ్బులు చెల్లించాలంటూ అప్పు ఇచ్చిన వాళ్లు.. దంపతులపై సోమవారం ఒత్తిడి చేశారు. దీంతో మనస్తాపానికి గురైన శ్రీనివాస్ సోమవారం ఉదయం ..తనకు అప్పు ఇచ్చిన వారి ఇంటి ముందుకు వెళ్లి ఒంటిపై నిప్పంటించుకున్నాడు. ఈ ఘటనలో శ్రీనివాస్‌కు 50 శాతం పైగా కాలిన గాయాలయ్యాయి. సూరారం పోలీసులు వెంటనే అతన్ని చికిత్స కోసం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం శ్రీనివాస్ విషమ పరిస్థితిలో చికిత్స పొందుతున్నట్టు పోలీసులు తెలిపారు.

ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన శ్రీనివాస్ (ఫైల్)

## ప్రాణాలు తీస్తున్న అతివేగం

### ఓఆర్ఆర్‌పై పరిమితి మించుతున్న వాహనదారులు

సిటీబ్యూరో, మే 5 (నమస్తే తెలంగాణ): అతివేగం ప్రాణం తీస్తోంది. ఔటర్ రింగ్‌రోడ్డుపై మరింత వేగంగా పోవాలనే ప్రయత్నంలో భారీ వాహనాలను ఢీకొని యువత మృత్యువాత పడుతున్నది. కొన్ని సందర్భాల్లో అతివేగానికి తోడు డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా తోడవ్వడంతో రెప్పపాటులోనే ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. కీసర ఓఆర్ఆర్‌పై జరిగిన ప్రమాదానికి అతివేగమే కారణమంటూ పోలీసులు చెబుతున్నారు. ఆదివారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందడం, మిగతా నలుగురు గాయాలుకావడం ఆందోళన కల్గిస్తోంది. ఓఆర్ఆర్‌పై గంటకు 120 కిలోమీటర్ల వేగానికి అనుమతి ఉంది. అయితే ఇందులో మొదటి రెండు లేన్లలో 120 కిలోమీటర్లు వెళ్లేందుకు తేలికపాటి వాహనాలు వెళ్తుంటాయి. మిగతా లేన్లలో భారీ వాహనాలు 80 కిలోమీటర్ల వేగంతో వెళ్తుంటాయి. ఈ క్రమంలో తేలికపాటి వాహనాలు పరిమితికి మించిన వేగంగా వెళ్తూ భారీ వాహనాలు వెళ్లే లేన్లలోని వాహనాలను క్రాస్ చేసే ప్రయత్నంలో ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారని, కీసరలో జరిగిన ప్రమాదానికి ఇలాంటిదే కారణమని పోలీసులు అభిప్రాయపడుతున్నారు.

## బావను దారుణంగా చంపిన బావమరిది

బంజారాహిల్స్, మే 5 : మద్యం తాగుతూ తండ్రిని, సోదరుడిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న బావమరిదిని మందలించినందుకు.. అది మనసులో పెట్టుకొని బావను హత్య చేశాడు. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకున్నది. బంజారాహిల్స్‌రోడ్ నెం 12లోని ఫస్ట్ లాన్సర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వాహెద్ చికెన్‌షాపు నిర్వహిస్తుంటారు. కాగా చిన్న కొడుకు సత్తార్ మద్యానికి బానిసగా మారి తరచూ తండ్రి వాహెద్‌తో పాటు అన్నతో గొడవలు పడుతుంటాడు. డబ్బుల కోసం పలుమార్లు తండ్రిపై దాడికి పాల్పడేవాడు. కాగా ఇదే విషయంపై సయ్యద్‌నగర్‌లో నివాసం ఉంటున్న అతడి బావ ఇలియాజ్ మందలించేవాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి చికెన్‌షాపు వద్ద తీవ్రంగా గొడవపడిన సత్తార్ తన తండ్రి వాహెద్‌పై దాడి చేసేందుకు యత్నించగా అక్కడకు చేరుకున్న ఇలియాజ్ అడ్డుకోవడంతో పాటు తీవ్రంగా మందలించడంతో పాటు చేయి చేసుకున్నాడు. దీంతో అతడిపై కక్ష పెంచుకున్న సత్తార్ అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో బావ ఇంటివద్దకు వచ్చి గొడవకు దిగాడు. పీకలదాకా మద్యం సేవించిన సత్తార్ తన బావ ఇలియాజ్‌పై కత్తితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఇలియాజ్‌ను స్థానికంగా ఉన్న రిలీఫ్ ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉందని ఉస్మానియా ఆస్పత్రికి తీసుకువెళ్లాలని సూచించడంతో అక్కడినుంచి బయలుదేరి వెళ్తుండగా దారిలోనే మృతి చెందాడు. నిందితుడు సత్తార్‌ను అరెస్ట్ చేసి బంజారాహిల్స్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## ఫ్రాంఛైజ్ దరఖాస్తు పేరుతో 3.3 లక్షలు దోపిడీ

సిటీబ్యూరో, మే 5 (నమస్తే తెలంగాణ): కొరియర్ ఫ్రాంఛైజ్ కోసం ఇంటర్‌నెట్‌లో శోధించిన ఓ యువతిని సైబర్‌నేరగాళ్లు దోచుకున్నారు. 3.3 లక్షలు వసూలు చేశారు. మల్కాజిగిరికి చెందిన బాధితురాలు ఓ కంపెనీలో కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నది. కొరియర్ ఫ్రాంఛైజ్ తీసుకోవాలనే ఉద్దేశంతో డెలివరీ.కామ్ అనే వెబ్‌సైట్‌లో వివిధ సంస్థల ఫ్రాంఛైస్ ఇస్తున్నారనే సమాచారం తెలుసుకొని ఇంటర్‌నెట్‌లో వెతికింది. ఆ వెబ్‌సైట్‌లోకి వెళ్లి కొరియర్ డెలివరీ సర్వీస్ ఫ్రాంఛైజ్ కోసం దరఖాస్తు చేసింది. బాధితురాలి దరఖాస్తును చూసి.. పంకజ్‌కుమార్ అనే పేరుతో తాను రిలేషన్ మేనేజర్‌నంటూ ఒక వ్యక్తి ఫోన్ చేశాడు. ధ్రువపత్రాలు పరిశీలిస్తున్నామని.. తొలుత ఫీజుగా చెబుతూ రూ. 22600 వసూలు చేశారు. అవన్నీ తర్వాత వెనక్కి తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికారు. ఆ తరువాత లైసెన్స్ ఫీజు, ఎన్ఓసీల పేరుతో రూ. 3.30 లక్షలు వసూలు చేశారు. సదరు యువతి..ఇక నేరుగా కార్యాలయానికి వస్తానని చెప్పడంతో సైబర్ దొంగలు ఢిల్లీ గురుగ్రాం చిరునామా చెప్పి ఫోన్ స్విచాఫ్ చేశారు. దీంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితురాలు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఏపీకే ఫైల్ క్లిక్ చేశాడు..

### లక్ష పోగొట్టుకున్నాడు

సిటీబ్యూరో, మే5(నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్లు పంపిన ఏపీకే ఫైల్స్‌ను క్లిక్ చేసి ఓ వృద్ధుడు లక్షా 18 వేలు పోగొట్టుకున్నాడు. నగరానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగికి కొరియర్‌లో ఓ పార్సిల్ రావలసి ఉంది. ఇటీవల తన చిరునామా మారడంతో పార్సిల్ మిస్ అవుతుందేమోనని అడ్రస్ మార్పు సమాచారం అందించడం గురించి ఆన్‌లైన్‌లో కొరియర్ సర్వీస్ ప్రతినిధులను సంప్రదించే ప్రయత్నం చేశాడు. కస్టమర్ సర్వీస్ నెంబర్ కోసం వెతికి ఆ నెంబర్‌కు ఫోన్ చేసి విషయం చెప్పాడు. కొద్ది సేపటి తర్వాత రిటర్న్ కాల్ వచ్చింది. తాము కస్టమర్ కేర్ ప్రతినిధిగా పరిచయం చేసుకుని అడ్రస్ మార్పు ప్రాసెస్ చేయాలంటే నిబంధనల ప్రకారం కొద్దిగా రుసుం చెల్లించాల్సి ఉంటుందని, తాము పంపిన లింక్ ఓపెన్ చేసి రూ.1 చెల్లించాలని చెప్పారు. దీంతో బాధితుడు క్రిమినల్స్ పంపిన ఏపికె ఫైల్స్ లింకును ఓపెన్ చేసి రూ.1 పంపించాడు. వెంటనే బాధితుడి ఫోన్ రెండుసార్లు స్విచాఫ్ అయి ఆన్ అయింది. ఆ తర్వాత బ్యాంక్ ఖాతా చెక్ చేసుకోగా, రూ.1.18లక్షలు డెబిట్ అయినట్లు గుర్తించాడు. తాను మోసపోయానని గ్రహించి, సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## లారీ ఢీకొని యువకుడి దుర్మరణం

ఉప్పల్, మే 5: లారీ ఢీ కొట్టగా ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం మేరకు సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన తుమాటి గోపికృష్ణారెడ్డి (27) అన్నోజిగూడ లోని ప్రేమలత అపార్ట్‌మెంట్‌లో నివాసముంటూ ప్రైవేట్ హాస్టల్ నిర్వహిస్తున్నాడు. సోమవారం తెల్లవారు జామున 1.40 గంటలకు బైక్‌పై చైతన్యపురి నుంచి అన్నోజిగూడకు వస్తూ నాగోల్ మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ 819 వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా ఉప్పల్ నుంచి నాగోల్ వెళ్తున్న లారీ వాహనదారుడు గోపీ కృష్ణను ఢీ కొట్టింది. అతడు కిందపడిపోగా 10మీటర్ల దూరం ఈడ్చుకొని వెళ్లగా అక్కడికక్కడే మృతి చెందాడు.

## ఐదుగురికి కొత్త జీవితం

ఖైరతాబాద్, మే 5 : తాను మరణిస్తూ పలువురికి అవయవ దానం చేసి కొత్త జీవితాన్ని అందించాడో యువకుడు. జీవన్‌దాన్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా కాంచనపల్లెకు చెందిన కొప్పులు సంపత్ కుమార్ (20) పెయింటర్. ఈ నెల 1న ఆటోలో వెళ్తుండగా కిందపడిపోయాడు. ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించగా ఈ నెల 4న బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు నిర్ధారించారు. కుటుంబసభ్యుల అంగీకారం మేరకు సంపత్ శరీరం నుంచి కాలేయం, రెండు కార్నియాలు, మూత్రపిండాలను సేకరించినట్లు వైద్యులు తెలిపారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

### OLD AGE HOME

★వృద్ధులు, NRI's, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ 'X' రోడ్, మీన్స్ హోమ్స్. భోజనం, వసతి. 7981467036, 9391039990, 6281125552. NT-336465

### TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: అమరనాథ్ + నవదేవి యాత్ర 28 జూన్, ఖామాఖ్య 6 జూన్, కర్ణాటక 21 జూన్, Ac రైలు, వాహనము, రూములు, భోజనములతో @ 9676637578. NT-325311

### HOUSE FOR SALE

★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745. NT-325253

### PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360

★యాదాద్రి దగ్గరలో DTCP & RERA Approved విల్లా ప్లాట్లలో నెలకు 12,000/- రూపాయల EMI కట్టి, 50 నెలల్లో ప్లాట్‌ను మీ సొంతం చేసుకోండి... Ph: 6304274859. NT-325315

★100 Sq.yards 1,95,000 Near Siddipet 97K Registration. 120 Sq.yards 6 Lakhs Near Airport Shadnagar, 2BHK 47 Lakhs, 1 Acre 1 CR 50 Lakhs. 8978181683. NT-330891

★Vijayawada Highway Facing Venture just 22 Km form LB Nagar & Rachakonda Fort City Venture just 35 Km from LB Nagar @ Rs. 8,955/- per Sq.Yd. Call for Details: 9553147826. NT-336365

### LEASE / SALE

★New Godown 1800 Sft. with 2 Floor Metal Fabrication with Racks for Sale @ as is where is / Lease @ Gajularamaram. 9000240480 / 7207888295. NT-336482

### LEASE / RENT

★అత్తాపూర్ ప్రాంతంలో పెట్రోల్ బంక్ కోసం 40 నుండి 100 అడుగుల మెయిన్ రోడ్‌కు 90 అడుగుల రోడ్ ఫేసింగ్‌తో 1000 చ.గజాల స్థలం కావలెను. Ph: 9000411234. NT-336443

### WANTED

jobs Apply Now!

★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883. NT-325306

★అర్జెంటుగా స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్ కావలెను. మంచి జీతం కలదు @ L.B.నగర్ & ECIL. సంప్రదించండి: 8639570385, 9392663777, 9246663777. NT-325308

★Hyd. మెగా జాబ్ మేళా డైరెక్ట్ కంపెనీ 159 మంది వివిధ ఉద్యోగాలకై స్పాట్ సెలక్షన్. Q: 7 to PG, జీతం: 15K to 25K, వసతి. Ph: 9849225991 / 8919197360. NT-325321

### CHANGE OF NAME

★I, KANKALA KOMALATHA, R/o. 2-76-71/2456, Kranthi Colony, Chengicherla, Medchal, TS. I have Changed My Name as GOVINDULA KOMALATHA, W/o. GOVINDULA ILUMALLU. NT-342911

★I, ABUSU ANVESH, S/o. Abushi Mogili, Residing at 3-125/82/137/1/A/1, G-Floor, New Bhavani Nagar, Boduppal (P), Medchal-Malkajgiri District, Telangana, hereby notify that My Name was previously wrongly entered as ABUSU ANVESH in My SSC Certificate. I have now corrected the spelling mistake of My Surname from ABUSU to ABUSHI and My correct Name is ABUSHI ANVESH". NT-343008

★I, SASHIKALA KADASI, W/o. Sai Srinivasulu Guntur, Occu: Govt. Employee, R/o. H.No. 13-3-86/a, Plot No. 302, Chegoni Residency, Hanuman Nagar, Chaitanyapuri, Hyd-060, TS. Changed My Name as SHASHIKALA KADASI. NT-343051

★I, A.JYOTHIRMAYEE alias N.JYOTHIRMAYEE, W/o. Nemoori Murali, H.No. 9-35, Venkateswara Nagar, Malkajgiri-500 047, have Changed My Name to NEMOORI MEGHANA (After Marriage) for all Record purpose. NT-00527

### LOST

★I, K.SAI PRIYA, D/o. K.Dhan Raj, R/o. H.No. 1-1-181, Budvel, Rajendra Nagar, Ranga Reddy District, T.S. I have Lost My Original property Document Sale Deed bearing No. 8334/2008, Executed at Sub-Registrar Office, Ibrahimpatnam, I am while traveling from My home to Xerox Shop. If anybody found, please Contact on My Mobile No: 8639089541. NT-336493

**Libdom Villas Residence Welfare Association**
(Reg. No: 126/2018)
Sy. No. 29P, 30P, Rajreddy Valley, Gandhamguda, Bandlaguda Jagir Muncipal Corporation Gandipet (M), R.R. Dist., TS-500 091.
Mail ID: libdomofficial@gmail.com
Contact: 7396888415, 9866397720

### MAINTENANCE CONTRACT

Libdom Villas invites Sealed quotations for a comprehensive maintenance contract, including Building, Electrical, Plumbing, Civil Maintenance, House keeping, and Gardening Services. interested parties can visit the site for survey till 10th May.
**Sealed quotations should be submitted by 11th May.**
**Contact for further details**
**7396888415**
**9866397720**

### LOST

★I, HYRA SUMALATHA, D/o. Babu Sandra, R/o. H.No. 3-281, Venkatreddy Nagar, Bollaram, Tinnaram (M), Sangareddy (D)-502 325. I have misplaced My Passport while traveling by Bus from Bollaram to Nizampet, bearing Passport No. M8540753. If any found, please Call: 6309702813. NT-336493

★I, BATTU VENKATESU, S/o. Battu Balakondanna, R/o. C3-535, HUDA Colony, Chandanagar, Hyderabad-500 050, Telangana. Lost My Passport No. N3278366 on 10/03/2025, while house shifting place from My premises. If anyone found, please Contact: 9515206039. NT-336366

★I, PALLE ARUNA, W/o. Palle Desai Reddy, R/o. 1-9-8/A, Lane No. 12, Ravindra Nagar Colony, Habsiguda, Uppal (Mdl.), Medchal-Malkajgiri (Dist.), TG, has Lost My Original Passport bearing No. A7088014, while shifting My home. If found: 9849651429. NT-00526

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #5-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూక